తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
9 నవంబర్ 2025
పేజీలు : 08



# ఊరంతా నాటుకోడి పులుసే..!

- పొలాల్లో నాటుకోళ్లను వదిలిన గుర్తు తెలియని వ్యక్తులు
- ఎగబడి తీసుకెళ్లిన గ్రామస్తులు

**భీమదేవరపల్లి (ఎల్కతుర్తి), నవంబర్ 08 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో శుక్రవారం ఉదయం నుంచి నాటుకోళ్ల హడావిడి నెలకొంది. గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున నాటుకోళ్లను వదిలేసి వెళ్లడంతో ఊరు మొత్తం ఒక్కసారిగా కిక్కిరిసిపోయింది. సమాచారం ప్రకారం ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి వెంబడి దాదాపు రెండు వేల నాటుకోళ్లు వదిలేయబడ్డాయని గ్రామస్తులు చెబుతున్నారు. వాటిని చూసిన గ్రామ ప్రజలు ఒక్కసారిగా పొలాలు పత్తి చేన్లు రోడ్ల పక్కలకి పరుగులు తీశారు. ఎవరు చేతికి చిక్కిన కోడిని పట్టుకున్నారు. ఎవరు సంచులు తెచ్చుకొని పదులకొద్దీ కోళ్లను వేసుకున్నారు. ఎక్కడ చూసినా కోడి పట్టే పందెం లాంటి వాతావరణం నెలకొంది. పిల్లలు పెద్దలు అందరూ ఒక్కటే మైండ్‌సెట్ దొరికిన కోడి మనదే కొద్ది సేపట్లోనే ఊరు మొత్తం కోడి అరుపులతో మార్మోగిపోయింది.

సాయంత్రానికి చాలా ఇళ్లలో చికెన్ విందు భోజనం జరిగింది. ఇంత చవకగా ఇంత ఫ్రెష్ చికెన్ దొరుకుతుందని ఎప్పుడూ ఊహించలేదు అంటూ గ్రామస్తులు నవ్వులు చిందించారు. ఇక ఈ కోళ్లను ఎవరు ఏ కారణంతో వదిలేశారన్నది మాత్రం ఇంకా మిస్టరీగానే ఉంది. కొందరు పోల్ట్రీ ఫారంలో వ్యాధి భయం ఉండి వదిలి ఉంటారు అంటుండగా మరికొందరు ట్రాన్స్‌పోర్ట్‌లో లోపం జరిగి వదిలేసి ఉంటారు అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎల్కతుర్తి సమీప గ్రామాల యువకులు తమ ఫోన్‌లలో చిత్రీకరించిన దృశ్యాలు నాటుకోళ్లు పట్టుకుంటున్న ప్రజల హడావిడి పిల్లలు నవ్వుతూ పరిగెత్తిన సన్నివేశాలు నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఊరంతా కోడి విందుతో కిక్కిరిసిన ఈ ఘటన ఇప్పుడు అందరి చర్చకు దారితీస్తోంది. ఏదేమైనా ఎల్కతుర్తి ప్రజలు ఈరోజు నాటు కోడి విందు పండుగగా మారిపోయిందనడంలో సందేహం లేదు

# యువతకు ప్రేరణ శివనాగేష్..

## పేదరికంలో పుట్టి ఉన్నత ఉన్నత చదువుల్లో ప్రతిభ

- గ్రూప్ - 2 తో ఎంపీఓ ఉద్యోగంలో చేరిక
- నేటి యువతకు ఆదర్శం
- శివ నాగేష్ ను అభినందించిన పలువురు



**వరంగల్ బ్యూరో, నవంబర్ 08 (జనం సాక్షి) :** నిరంతర పట్టుదల కృషి ఉంటే దేన్నైనా సాధించవచ్చు.. దీనికి పేదరికం అటు కాదు అని నిరూపించాడు హనుమకొండ విద్యారణ్యపురిలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన పేద కుటుంబంలో పుట్టిన కొలపాక శివ నాగేష్ ప్రస్తుతం గ్రూప్ - 2 ఉద్యోగం సాధించాడు. ఎంపీ ఓ గా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో ఉద్యోగ బాధ్యతలను చేపట్టాడు.

వార్త మెయిన్ 7లో

# శ్రీవాణి కుటుంబానికి కల్వకుంట్ల కవిత పరామర్శ



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి) :** శనివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ నగరంలో వరద బాధితులను పరామర్శించారు వరద బాధితులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం తక్షణమే అందజేయాలని అన్నారు అనంతరం పరకాల మండలం మల్లక్కపేట గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న శ్రీవాణి కుటుంబ సభ్యులను కల్వకుంట్ల కవిత పరామర్శించారు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు విలువ ఇవ్వటం లేదు. అనిఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు చదువుకునే వెల్ఫేర్ హాస్టల్స్ సరిగా నడుస్తలేవు. అని అన్నారు. అద్దె భవనాల్లో ఉన్న హాస్టల్స్ కు రెంట్లు కూడా కట్టకుండా ఇబ్బంది పెడుతున్నారు. గతంలో హాస్టల్స్ లో కౌన్సిలర్లు ఉండేవారు. వారు పిల్లలకు ఒత్తిడి లేకుండా చేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మిగతా 7లో..

# విస్తరిస్తున్న 'జయశంకర్ ఫౌండేషన్' సేవలు

- ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం
- కష్టాల్లో ఉన్న వారికి చేయూత నందిస్తున్నరు
- కంటి చూపు లేని వారిని ఆపద్బాంధవుల్లా ఆదుకుంటున్నరు
- ఆదర్శనీయమైన సేవలతో అబ్బుర పరుస్తున్నరు
- అందరి నోట ప్రశంసలు అందుకుంటున్న సభ్యులు





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 'జయశంకర్ ఫౌండేషన్' సేవలు విస్తరిస్తున్నాయి.. ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా ఫౌండేషన్ సభ్యులు అండగా నిలుస్తున్నారు.. కష్టాల్లో ఉన్న వారికి చేయూత నందిస్తూ, కంటి చూపు లేని వారిని ఆపద్భాంధవుల్లా ఆదుకుంటున్నారు..

ఆదర్శనీయమైన సేవలతో ఫౌండేషన్ సభ్యులు అబ్బుర పరుస్తూ, అందరి నోట ప్రశంసలు అందుకుంటున్నారు.. రెక్కాడితేనే గాని డొక్కాడని పరిస్థితులలో దురదృష్టం వెంటాడి ఏదైనా అపాయం సంభవిస్తే ఆ కుటుంబం పరిస్థితి ఏంటి.. పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులలో ఆ కుటుంబ పెద్దకు ఏదైనా జబ్బు వస్తే ఆ కుటుంబ పరిస్థితి ఏంటి, వారి పిల్లల పోషణ పరిస్థితి ఏంటి.. సమాజంలో రకరకాల సమస్యల వల్ల కొన్ని కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయి.. సమాజంలో ఉన్న పేదరికం, ఆకలికేకలు, ఆర్థిక కష్ట, నష్టాల మధ్య కొట్టుమిట్టాడుతున్న జనం బాధలు, కనీసం ఆఖరి మజిలీకి కూడా కార్యక్రమాలను నిర్వహించలేని పరిస్థితులను చూసి పుట్టిందే 'ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్'.. జయశంకర్ సారు పేరు పెట్టుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2018లో కేవలం 20మందితో మొదలైన ఫౌండేషన్ సేవలు, ప్రస్తుతం 500మందితో జిల్లా వ్యాప్తంగా సేవలను విస్తరింపజేసి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అనతి కాలంలోనే ఎనలేని సేవలు మిగతా 7లో..

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చిట్యాల, నవంబర్ 08(జనంసాక్షి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలుపరుస్తున్నారని తెలిపారు. ఉచిత సన్న బియ్యం, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు విద్యుత్తు, రైతు రుణమాఫీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, రైతులకు రైతు భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్ అమలు పరుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, బండి భగవాన్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, దెబ్బేట అనిల్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గుర్రపు తిరుపతి గౌడ్, అంకుష్ , రాజ్ మహమ్మద్, శంకర్, ఆరెపల్లి మల్లయ్య, గుర్రపు అశోక్, మార్కండేయ, అల్లం రాజు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

– బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్



**బెల్లంపల్లి, నవంబర్ 8, (జనంసాక్షి):** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు పాత పద్ధతులు మానుకొని మంచి నడవడిక మెలగాలని అన్నారు. గొడవల జోలికి వెళ్ళవద్దని, ఎలాంటి కేసుల పాలు కావద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా పాత పద్ధతులు అవలంబిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రౌడీ షీటర్లపై మళ్ళీ కేసుల్లో ఇరుక్కుంటే పీడీ యాక్టు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తాళ్ల గురిజాల ఎస్సై రామకృష్ణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, నవంబర్ 8, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి ఎంపిటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి పెట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గట్టు మల్లేష్ మాట్లాడుతూ పదేళ్ల కెసిఆర్ రాక్షస పాలనను బొందపెట్టి ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. పేదల పెన్నిధి, సంక్షేమ పథకాల ప్రదాత, అభివృద్ధి దార్శనీకుడు అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదికాలాల పాటు చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంపెల రాజశేఖర్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు సింగతి తిరుపతి, జనగామ తిరుపతి, నాయకులు మల్లగౌడ్, సాంబమూర్తి గౌడ్, మోహిద్ ఖాన్, పోచిరెడ్డి, విజయ్, చిరంజీవి, లక్ష్మణ్, శ్రావణ్, దీపక్ పాల్గొన్నారు.



# డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందిన డాక్టర్ కంచ ప్రసాద్



**వరంగల్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కంచ ప్రసాద్ కి డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి ఇచ్చి ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు కం 13వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి గా హైదరాబాద్ లో నియామకం చేసినారు. కంచ ప్రసాద్ రంగశాయిపేటలో హైస్కూల్, ఇంటర్ విద్యను పూర్తిచేసుకుని వరంగల్లో డిగ్రీ తోపాటు కాకతీయ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్బి, గుంటూరులో ని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం విద్యను పూర్తి చేసుకున్నాడు. 2010 వ సంవత్సరంలో హుస్నాబాద్లో జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులై హుజురాబాద్, బెల్లంపల్లిలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి నారు. అనంతరం 2019 వసంవత్సరంలో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది ఆదిలాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా, కరీంనగర్, జగిత్యాల జిల్లాలతో పాటు, ప్రస్తుతం పదవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గా సికింద్రాబాద్లో విధులను నిర్వహిస్తున్నాడు. ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలోనే పదోన్నతి లభించడం జరిగినది. కంచ ప్రసాద్ న్యాయశాస్త్ర విభాగంలో జువైనల్ జస్టిస్ సిస్టం ఇన్ ఇండియా ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఫంక్షనింగ్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం మీద రీసెర్చ్ చేసి థీసిస్ సమర్పించినందుకు గాను ఇటీవల కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్ కి డాక్టరేట్ అవార్డును రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రధానం చేసినారు.రంగసాయి పేట వాస్తవ్యుడు డాక్టర్ కంచ ప్రసాద్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొంది మంగళవారం రోజున హైదరాబాదు ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు కం 13వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా బాధ్యతలు స్వీకరిస్తున్నందున 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే పల్లాతో బచ్చన్నపేట బిఆర్ఎస్ నాయకులు



**బచ్చన్నపేట నవంబర్ 8 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్‌లో జరగబోయే ఉప ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో బచ్చన్నపేట బిఆర్ఎస్ నాయకులు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో బిఆంఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి. మాజీ వైజెపిపి కల్లూరి అనిల్ రెడ్డి. మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి. గంధమాల నరేందర్. ఎండి ఫెరోజ్. జూకంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాలను అరికట్టాలి



**బెల్లంపల్లి, నవంబర్ 8, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబాలా మహేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని దాదాపు లక్ష నుండి మూడు లక్షల వరకు డిపాజిట్ చేయిం చుకొని అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. చోట మోట కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం ఇప్పటికే పక్కదారి పట్టిందని, దళారుల చేతివాటంతో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులై ఉండి సొంత జాగా ఉన్న వారికి సైతం ఈ పథకం దక్కడం లేదన్నారు. వివిధ వార్డులలో కౌన్సిలర్లు, వార్డు కమిటీ సభ్యులు ఇండ్లు పంచుకోని బంధువులకు అనుచరులకు కేటాయించారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 22వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**రామకృష్ణాపూర్, నవంబర్ 08(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ని 22 వార్డు హనుమాన్ నగర్‌లో సిసి రోడ్డు పనులను పట్టణ కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల క్రింద నిర్మించిన రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతూ మాజీ కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత – రాజేష్ దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ కమిషనర్ రాజుకు కాలనీవాసుల అవస్థలను వివరించడం జరిగిందన్నారు. స్పందించిన కమిషనర్ నిధులు కేటాయించగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు తెలియజేస్తే రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## జయహో రేవంతన్న

- ఇది పేద ప్రజల ప్రజా ప్రభుత్వం
- జంగిటివిద్యనాథ్



**బచ్చన్నపేట నవంబర్ 8 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యంగ్ అండ్ అండ్ డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడిచిన రెండు సంవత్సరాలలో ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి ఇది పేద ప్రజల ప్రభుత్వం అని నిరూపించినందుకు జయహో రేవంత్ అన్నని కాంగ్రెస్ పార్టీ జనగాం జిల్లా సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన నుండి నిరుపేదలకు 200 యూనిట్ల వరకు కరెంట్ ఫ్రీ. 500 రూపాయలకు గ్యాస్ బండ. రెండు లక్షల రూపాయలు రైతు రుణ మాఫీ. మహిళలకు ఉచిత బస్సు. పేదలకు సన్నబియ్యం. ఇందిరమ్మ ఇండ్లు. కొత్త రేషన్ కార్డులు . లక్ష ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొంది జూబ్లీహిల్స్ గడ్డపై మూడు రంగుల జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**ఖానాపూర్ నవంబర్ 08 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకొని క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాల ని ఆకాంక్షిస్తూ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేయిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దోనికేని దయానంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు యూసుఫ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మాజీ ఏఎంసీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, మైనార్టీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు షౌకత్ పాషా, నాయకులు శెట్టి శ్యామ్ మోహన్ రావు, మధిర సత్యనారాయణ, ఆసిఫ్ అలీ, ద్యావతి రాజేశ్వర్, జహీర్, శంకర్, సార్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నిర్మల్ బ్యూరో, నవంబర్ 08 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాల యంలో ఆపార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశకుడైన రేవంత్ రెడ్డి యువతకు ప్రేరణగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నిర్మల్, సా రంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# ముల్కనూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి నవంబర్ 08 (జనం సాక్షి)**భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ,యువతకు అవకాశాలు,సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి మా అందరికీ స్ఫూర్తిదాయక నాయకుడు .ఆయన నాయకత్వంలో తెలంగాణలో ప్రజల ఆకాంక్షలునె రవేరుతున్నాయని అన్నారు.రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభకాంక్షలు తెలుపుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప,ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణబోయిన కొమురయ్య,బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నాల మురళి,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జలరమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి,జైపాల్ రెడ్డి,చిట్కూరు రామచంద్రం,గట్టు ప్రభాకర్,బొల్లంపల్లి షద్రక్,గోపాల్ రావు, మంద మహేందర్, భాస్కర్,భాష,బాబు, సతీష్,హుస్నాబాద్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ బొల్లంపల్లి రాజు,మండల వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, నితిన్, సుశాంత్, చందు,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, నవంబర్ 8 (జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శ్రీ సీతారామ ఉత్సవ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ కమిటీ సభ్యులు మురహరి రవి, అమ్మ రాజేష్, కడారి సాయిలు, సిద్ధన రమేష్, బాల్నె వెంకన్న, బండి బాలరాజుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షులుగా కడారి బీరయ్య, గౌరవ అధ్యక్షులుగా ముస్కు ఐలయ్య, ఉపాధ్యక్షులుగా పల్లకొండ తిరుపతి, నార్లపురం ఐలయ్య, కోశాధికారిగా బుర్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఊరుకొండ కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా గుండెబోయిన బిక్షపతి, ముఖ్య సలహాదారులుగా శీలం రాజు, పాలకవర్గ సభ్యులుగా మరాఠి శ్రీనివాస్, మురహరి విజయ్, కలకోటి వీరభద్రయ్య, జన్ను స్వామి, మరాఠీ రాజు, కర్దూరి రాజు, ఆముడగాని చేరాలు, సింగరబోయిన రాజు, పోతు వీరన్న, అమ్మ చిరంజీవి, మేడి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 08 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం శని వారం రోజును పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వా హణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారివారకల్యాణము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమా చార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజశేఖర్, అన్నప్రసాద దాత లు వెంకట విశ్వమోహన మురళీకృష్ణ శర్మ ,వెంకట సత్య సిద్ధార్థ సుబ్రహ్మణ్య శర్మ, వడ్లమాని అర్జున్ - సత్య, శ్రీనివాస్- భవ్య వివిధ గ్రామాల భక్తులు పాల్గొ న్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నెక్కొండ, నవంబర్ 8( జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ముఖ్య అతిథిలుగా స్థానిక మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబక్కి అశోక్ విచ్చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదటి శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్, తాల్లూరి నర్సింహాస్వామి, బొమ్మేరాబోయిన రమేష్ యాదవ్, గుంటుపల్లి ప్రభాకర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్, గంధం సుధాకర్, కక్కెర్ల నాగయ్య, ఇదునూరి ప్రభాకర్, బత్తుల సుబ్బారెడ్డి, సంగని వెంకన్న, ముద్రబోయిన శ్రీకాంత్, దుర్గాల అశోక్, రామరాపు రాము,బానోత్ శ్రీకాంత్, లావుద్య రమేష్, ఇటికలా సంజీవ బానోత్ బాలాజీ వడ్డే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**పరకాల రూరల్, నవంబర్ 8 (జనం సాక్షి):** పరకాల రురల్ మండలం పోచారం గ్రామానికి చెందిన కూస మహిపాల్ ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందగా శనివారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి.ఈ కార్యక్రమం లో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్, సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి రాజేందర్ రావు,మండల ఉపాధ్యక్షులు భాస్కర్, మండల కార్యదర్శి రమేష్, మండల కోశాధికారి ఎదునూరి లింగయ్య, వీరాస్వామి,సంతోష్,మాజీ సర్పంచ్ లు సురేష్, బాపిరెడ్డి, నాయకులు ఓదెలు, సాంబయ్య,సదయ్య,క్రాంతి యాదవ్, మొగిలి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అవిశ్రాంత లక్ష్య సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, నవంబర్ 8 ( జనం సాక్షి)** ఎన్ని అవరోధాలు ఎదురైనా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం, ఓ జడ్పిటిసి స్థాయి నుంచి సీఎం పీఠాన్ని అధిరోహించిన లక్ష్యసాదకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం సీఎం జన్మదిన సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిపక్షాలు ప్రభుత్వం కూలిపోవాలని ఎన్ని కుట్రలు చేసినా, సీనియర్ లు అయిన తన సహచర మంత్రులకు స్వేచ్ఛనిచ్చి, సమన్వయం చేసుకుంటూ రెండేళ్లుగా పాలన కొనసాగిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో 2 వేల కోట్ల రుణమాఫీ చేశారని, వరి వేస్తే ఉరే... అన్న గత ప్రభుత్వ ప్రకటనలను పక్కనపెట్టి, వరి పండించిన రైతులకు 500 బోనస్ తో సహా చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. క్రమక్రమంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఓ పక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమానికి పాటుపడుతున్న శ్రీ రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ, ఈ రాష్ట్రానికి మరో 10 ఏళ్లు సేవలందించాలని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు చల్ల చక్రపాణి, శ్రీనివాస్ రెడ్డి, మారెపల్లి బుజ్జన్న, వైనాల కుమారస్వామి, కృష్ణమూర్తి, సాదు నాగరాజు, రఘుపతి రెడ్డి, నిమ్మల రమేష్, మామిడిపల్లి సాంబయ్య, వీరన్న, రాజు, చిరంజీవి, పైడి , కుమారస్వామి, మధుసూదన్, వరదరాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో



**మంగపేట నవంబర్ 08(జనంసాక్షి)**ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 57 వ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి అందరికీ స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్ధంశెట్టి వైకుంఠం, పూజారి సురేందర్, చాద మల్లయ్య, మాసిరెడ్డి వెంకటరెడ్డి, సయ్యద్ హుస్సేన్, తుడి భగవాన్ రెడ్డి, పెద్ది నరసింహారావు, బండ జగన్మోహన్ రెడ్డి, తాతినేని హరికృష్ణ, చిన్నపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో , నిధులు, తలకిందులు

### కింది స్థాయి ఉద్యోగి దగ్గర అధికారి చేతివాటం

### ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి



**కాటారం నవంబర్ 8 ( జనం సాక్షి ):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో కింది స్థాయి ఉద్యోగి దగ్గర చేతి వాటం ప్రదర్శించినట్టు ఒక విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది . ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఓ గ్రామ అధికారి ఎల్ పి సి సబ్మిట్ చేయనందున రెండు సంవత్సరాలకు సంబంధించిన నెలసరి జీతం సుమారు 11 లక్షల 58 వేల 592 రూపాయల బిల్లు నిలిచిపోయింది. ఉద్యోగి అప్పు చేసి తన కుటుంబాన్ని వెలదీసుకుంటూ కాలం గడిపాడు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు మాసాల క్రితం రాష్ట్రంలోని అన్ని మండలాల పెండింగ్ బిల్లులను విడుదల చేసింది. అందులో భాగంగా సదరు ప్రతాపగిరి గ్రామ పంచాయతీకి సంబంధించిన అధికారి పెండింగ్ జీతాన్ని పొందేందుకు రూపకల్పన చేసుకున్నారు. నిలిచిపోయిన జీతాన్ని పొందేందుకు సరైన పత్రాలు అందించినప్పటికీ తోటి ఉద్యోగి, మండల స్థాయి అధికారి 30శాతం లంచంగా అందిస్తేనే పూర్తిస్థాయిగా బిల్లులు చేస్తామని ఖండితంగా చెప్పడంతో ఉద్యోగి కంగుతిన్నాడు. రోజులు గడుస్తున్నప్పటికీ తన పెండింగ్ జీతాన్ని అందించడంలో అధికారులు మెలకపెట్టడంతో చేసేదేం లేక జీవితంలో 30 శాతం సమర్పించి జీతం పొందినట్లు సదరు ఉద్యోగ వివరించారు. గ్రామస్థాయిలో పని చేసే ఉద్యోగులు కష్టాలు నష్టాలు అనుభవించి గ్రామాల్లో తీవ్ర ఒత్తిడి గురి అవుతూ ఉద్యోగాలు చేస్తాఉన్నారుఇలాంటి పొరపాట్లు ఉండాలనితోటి ఉద్యోగులు అంటున్నట్లు సమాచారం.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పరకాల, నవంబరు 8 (జనం సాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద శనివారం రోజున పరకాల నియోజవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా నిలిచారనీ, ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా,వైద్య,వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, పర్నెం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, పాడి ప్రతాప్ రెడ్డి, నిట్టే బాలరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, శ్రీను, మంద నాగరాజు, మార్క రఘుపతి, ఉడుత సంపత్, నల్లెల్ల అనిల్, లక్కం వసంత, పసుల విజయ, దాట్ల కోమల, బొచ్చు జెమిని, గోవింద సురేష్, బొచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 08( జనం సాక్షి)** రంగసాయిపేటలోని శివశ్రీ హాస్పిటల్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం  లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రేమలత,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ,లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ గోల్డ్  ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ శిబిరం లో సుమారు లక్ష రూపాయలు విలువగల బిఎండి పరీక్షలు, బీపీ, షుగర్ సంబంధిత పరీక్షలు రెండు వందల మందికి ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గవర్నర్ డాక్టర్ కే చంద్రశేఖర్ ఆర్య ఉచిత వైద్య శిబిరం ను ఉద్దేశించి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అంటేనే సేవకు ప్రతి రూపం అని, ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేపట్టాలని,పేద ప్రజలకు అండగా ఉండాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో డాక్టర్  శ్రీకాంత్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్,డాక్టర్ కే రాజేశ్వరి రిటైర్డ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ కే స్వాతి మెడికల్ ఆఫీసర్, డాక్టర్ నిఖిత, లయన్స్ క్లబ్ బాధ్యులు గుర్రపు రామచందర్, బోడ కృష్ణ,జి విష్ణువర్ధన్, డాక్టర్ కరుణ శ్రీ,డాక్టర్ కిరణ్మయి, బాలు,పూర్ణచందర్, శివశ్రీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదానం

**బెల్లంపల్లి, నవంబర్ 8, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఈసా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం నాయకులు భారీగా తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దొరల గడీలను బద్దలు కొట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. ఫాం హౌస్ పాలనను, నియంత పాలనను పారదోలి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మహనీయుడని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఈసా, మాజీ అధ్యక్షుడు సిరంగి శంకర్, బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## జిఎం కార్యాలయాన్ని ముట్టడించిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో శనివారం రోజున శ్రీరాంపూర్ సింగరేణి జిఎం కార్యాలయాన్ని ముట్టడించి జిఎం శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య ,శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా మాట్లాడుతూ సింగరేణి కార్మికులు సమస్యలపై యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తుందని ఇప్పటికైనా యాజమాన్యం మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి పాత విధానంలోనే ఇన్వాల్డేషన్ నిర్వహించాలని,మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు అందించాలని,సింగరేణి ఉద్యోగుల సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కార్మికుల పెర్క్స్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్సు కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే చెల్లించాలని,వీకే కోల్మైన్,జెకె ఎక్స్టెన్షన్ ఓసీలను పర్మనెంట్ ఉద్యోగులతో నడపాలని,మారుపేరులతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించి విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి పెండింగ్లో ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి మళ్ళీ అవకాశం కల్పించాలని, డిసిప్లినరీ చర్య కోసం 150 మాస్టర్లు చేయాలని సర్కులను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని,దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలని,ఓవర్మన్ పాసైన సీనియర్ మైనింగ్ సర్దార్లకు డిప్లమా హోల్డర్లకు గవర్నమెంట్ ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య,సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్,జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య,నాగభూషణం,గండి సతీష్, ప్రసాద్ రెడ్డి,గౌర్రె నర్సయ్య,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్,ఫిట్ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల సమస్యల పరిష్కారం కోసం కృషి



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ప్రతీ విలేకరి సమస్యల పరిష్కారంకోసం తమ వంతు కృషి చేస్తామని ఇటీవల కొత్తగాజిల్లా నుంచి ఎన్నుకోబడిన తెలంగాణా యూనియన్ వర్కింగ్ ఆఫ్ జర్నలిస్ట్ జిల్లా కన్వీనర్రాజేశ్వర్, కో కన్వీనర్ నూకల దేవేందర్ లనుశనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో పట్టణ విలేకరుల సంఘం ఆద్వర్యంలో వారికి శాలువాకప్పి ఘనంగా సన్మానించి అభినందించారు . ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇక నుంచి జిల్లాలో ఉన్న ప్రతీ విలేకరి ఎదుర్కుంటున్న సమస్యను గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు కార్యక్రమంలో పాత్రికేయులు సుధాకర్, లింగంపల్లి కృష్ణ, వెంకటేష్, శ్రీకాంత్,    సుభాష్, స్వామి తదితరులుపాల్గొన్నారు.

## టీఆర్పీ ప్రజా చైతన్య యాత్ర

**బెల్లంపల్లి, నవంబర్ 8, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం వేమన పల్లి మండలంలో శనివారం తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రచేపట్టారు. ప్రజలకు అవగాహన కల్పించాలని తీన్మార్ మల్లన్న ఆదేశాలమేరకు మహేష్ వర్మ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్, జిల్లా నాయకులు గ్రామ పర్యటనలు ప్రారంభించారు. అగ్రవర్ణాల రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయాలకు ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఇంటి నుంచి చైతన్య యాత్ర ప్రారంభించారు. ఏట మధుకర్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్యానికి, వారి ఆగడాలకు బలి అవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, నాయకులకు ధైర్యం అందించేందుకు, అగ్రవర్ణ రాజకీయ నాయకుల రాజకీయ భవిష్యత్ కి రాజకీయ సమాధులు కడతామని అన్నారు. వేమనపల్లి మండలంలోని 33 గ్రామాలు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న అధ్యక్షతన తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేసి అగ్రవర్ణాల పార్టీలను ఓడ గొట్టి, బహుజనుల రాజ్యాధికారం సాధించే దిశగా తెలంగాణ రాజ్యాధికారి పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్, జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనకి ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందజేసిన గౌడ సంఘం సభ్యులు

**సారంగాపూర్,నవంబర్ 8(జనం సాక్షి)**సారంగాపూర్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ త్రయాహ్నిక ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. ఈ నెల 11 నుండి 13 వరకు వేద పండితులు గురుమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి లకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, చంద్ర మోహన్ గౌడ్,శివ గౌడ్, రింకు,శేఖర్,తదితరులు ఉన్నారు.

## పిల్లల ఆట వస్తువులను ప్రారభించిన జిఎం



**శ్రీరాంపూర్( జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ ఓపెన్ జిమ్ లో భాగంగా కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో పిల్లల ఆట వస్తువులు చిల్డ్రన్స్ ఊయల,జారుడుబండ,సీ-సా ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పరిసర ప్రాంతా ప్రజల సౌకర్యార్థం వారికి కావలసిన అన్ని సౌకర్యాలను సంస్థ కల్పిస్తుందని,అందులో భాగంగా పిల్లల ఆటలకు సంబంధించిన వాటిని ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయమని,కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు వారి పిల్లలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఓటు జిఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,డిజిఎం ఎస్ అనిల్ కుమార్,ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్,ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతం.. ఓరుగల్లు కళాఖండాలు

### కాకతీయుల చరిత్ర ఘనమైనది

### నెదర్లాండ్, అమెరికా దేశస్థుల కితాబు

### ఓరుగల్లు కోట సందర్శన



**వరంగల్ బ్యూరో, నవంబర్ 08 (జనం సాక్షి)**అద్భుతం అమోఘం కాకతీయుల శిల్పకళ.. అంటూ పొగడ్తలతో ముంచేశారు.. ఇంతటి అందమైన కళాకృతులను చూసి ఆశ్చర్యానికి ఆనందానికి లోన య్యారు. నెదర్లాండ్ దేశస్తులు జోహాన్, హెలెన్ దంపతులు, అమె రికా దేశస్తురాలైన మోనికా శనివారం ప్రసిద్ధిగాంచిన కాకతీయుల సామ్రాజ్యమైన ఓరుగల్లు కోటను సందర్శించారు. వారికి తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్, గైడ్ విజయ్ లు కళాతోరణాల మధ్యలో ఉన్న శిల్పాలు, చతుర్ముఖ లింగాన్ని చూపించుకుంటూ వాటి విశిష్టతలను కాకతీయుల ఘనమైన చరిత్రను వివరించారు. హనుమకొండలోని రుద్రేశ్వర స్వామి దేవాలయము, సిద్ధేశ్వర స్వామి ఆలయము, పద్మాక్షి ఆలయము చూపించారు. ఈ సందర్భంగా నెదర్లాండ్ అమెరికా దేశస్తులు భారతదేశ పురావస్తు కలలపట్ల ఎంతో ఆసక్తిని చూపించారు. శిలలపై ఇంత అందంగాచెక్కడాన్ని వారుఆస్వాదిం చారు.భావితరాలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు.వారసత్వ సంపదను రక్షించుకోవాలని అన్నారు.

## ఏఎమ్మార్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

### క్రీడలతోనే మానసిక ఒత్తిడి దూరం

### ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి



**మల్హర్,నవంబర్08(జనంసాక్షి)** ఏఎమ్మార్ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఓసిపి లో క్రీడా పోటీలు.క్రీడలతోనే శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఉపరితల బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ఏఎమ్మార్ కంపెనీ 8 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భ ంగా ఏఎమ్మార్ సిఅండ్ ఎండి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్మికులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలు ప్రారంబి ంచారు. ఈ క్రీడా పోటీలు వారం రోజుల పాటు జరుగుతా యని అనంతరం బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి క్రీడాకారులు స్నేహ పూర్వక వాతావరణంలో ఆటలు ఆ డాలని ఆకాంక్షించారు. ఓటమే గెలుపుకు నాంది పలుకుతుందని పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి. శ్రీనివాస్,సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ పై సస్పెన్షన్ వేటు

శ్రీరాంపూర్ (జనంసాక్షి): ఇందారం రైస్ మిల్లు సుముఖ ఆగ్రో ఇండస్ట్రీ లో దాన్యం కొనుగోళ్లలో భారీగా అక్రమాలు చోటుచేసు కున్నాయని,1.39 కోట్ల అవినీతికి పాల్పడినట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు జైపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,దర్యాప్తులో అధికారులతో పాటు పోలీసులు సహకరించారని తెలియడంతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర విజిలెన్స్ విచారణ కు ఆదేశించడంతో ఉన్నతాధికారులు దృష్టి సారించారు. విచారణలో శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ డీలర్ శ్రీనివాస్,ఆయన కొడుకును కేసు నుండి తప్పించడానికి ప్రయత్నాలు చేశారని ఆరోపణలు రావడం తో ఉన్నతాధికారులు సీఐ వేణు చందర్ పై సస్పెన్షన్ వేటు వేశారు.

## జాతీయ రహదారిపై రైతుల నిరసన



**నేరడిగొండ నవంబర్8(జనంసాక్షి):**రైతు. పండించిన పత్తి సోయా పంటల తేమ శాతాన్ని పెంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి రైతులు డిమాండ్ చేశారు.శనివారం రోజున మండలంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వానికి, సీసీఐ వ్యతిరేక నినాదాలు చేశారు.కిసాన్ కపాస్ యాప్ ని తొలగించి పత్తి తేమశాతాన్ని 12% నుంచి 20% కి పెంచాలని.అలాగే సోయాబీన్ తేమశాతాన్ని 8% నుంచి 18% వరకు పెంచాలని,ఒక ఎకరానికి పత్తి 12 క్వింటాలు వరకు కొనుగోలు చేయాలి. సోయాబీను ఎకరానికి 10క్వింటాలు కొనుగోలు చేయాలని,ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసిపోయిన పత్తి సోయా పంట మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

### కాపాస్ యాప్ ని తొలగించి రైతులను కాపాడాలి



**నేరడిగొండ నవంబర్8(జనంసాక్షి):**ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా,సోయా పత్తి పంటను వెంటనే కొనుగోలు చేయాలని తహసీల్దార్ కార్యాలయానికి రైతులు నాయకులు వెళ్లి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో సోయా పత్తి పంటను రైతాంగం పండించిందని, పండించే సమయంలో కురిసిన విపరీతమైన వర్షాలతో సోయా పత్తి పంటకు తీవ్రమైన నష్టం జరిగి దిగుబడి కూడా విపరీతంగా తగ్గిందని అన్నారు.పత్తి సోయా తేమశాతం పెంచి కొనుగోలు చేయాలని,కాపాస్ యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వర్షాలకు తడిసి నష్టపోయిన సోయా పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నేషనల్ అవార్డు గ్రహీతకు సన్మానం



**చిట్యాల, నవంబర్ 8, ( జనం సాక్షి ) :** స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ చే పొందిన అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు గ్రహీత మండల కేంద్రానికి చెందిన గురుకుంట్ల కిరణ్ అవార్డు అందుకున్న సందర్భంగా సహచర సిబ్బంది కిరణ్ కు శనివారం శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథం గల కిరణ్ కు అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు రావడం హర్షించదగ్గ విషయమని భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొంది మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాద స్వామి, పోతుగంటి కళ్యాణ్, జెట్టి రాజన్న,ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్,పాల శంకర్, ఆరెపల్లి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**బెల్లంపల్లి, నవంబర్ 8, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలం కాసిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బెల్లంపల్లి మండలం కాసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాదండి సరోజ రమేష్ దంపతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినమే మాకు మంచి ముహూర్తం అని భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు తినిపించు కొని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పదికాలాల పాటు చల్లగా ఉండాలని దేవుడిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, అధికార ప్రతినిధి బత్తుల రవి, నాయకులు దావ రమేష్, ఎంపీడీఓ మహేందర్, ఏపీఎం విజయలక్ష్మి, సీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**రామకృష్ణాపూర్, నవంబర్ 08(జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నాయకులు అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే పేదల సంక్షేమ కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ జంగం కళ, నాయకులు గాండ్ల నీలం శ్రీనివాస్ గౌడ్, రాజయ్య, బానేష్, వేణు, సురేందర్, రామస్వామి, కనకయ్య, మహిళా నాయకురాళ్ళు శారద, రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 8 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .శనివారం నాడు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఆయన ఆదేశాల మేరకు సీఎం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదరి తిరుపతి మాట్లాడుతూ ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంద్రవెల్లి లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఒక నమ్మకాన్ని కల్పించిందని , తెలం గాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ ఒకేసారి మాఫీ చెయ్యడం జరిగిందని అదేవిధంగా భారత దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి సారి కుల గణన నిర్వహించడం జరిగింది తద్వా రా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం ప్రయత్నం జరిగిందని అన్నారు, మొట్ట మొదటిసారిగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సాదించడం జరిగింది. గ్రూప్ 1 , గ్రూప్ 2 నిర్వహించి ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు .మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు కోరిక మేరకు మంచిర్యాలఅభివృద్ధికి అనేక నిధులు కూడా కేటాయించడం పేర్కొన్నారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**మంగపేట నవంబర్ 08 (జనంసాక్షి)**మండలంలోని బుచ్చంపేటకు చెందిన వెలిశాల సంతోష్ వెన్నెల దంపతులకు చెందిన ఇల్లు శనివారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం ఐంది. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 50 వేలు రూపాయల మేర ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుచ్చంపేట ప్రభుత్వ పాఠశాలకు సమీపంలోని వెలిశాల సంతోష్ వెన్నెల దంపతులు శనివారం వ్యక్తిగత అవసరాల నిమిత్తం హన్మకొండకు వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో మధ్యాహ్నం ఇంట్లో నుండి మంటలు రావడంతో స్థానికులు గమనించి విద్యుత్ సరఫరా ఆపివేసి మంటలను ఆర్పి నట్లు తెలిపారు. ఈ ఘటన జరిగిన సమయంలో యజమాని లేకపోవడంతో తాము ఇంట్లోకి వెళ్ల లేదని విషయాన్ని వెన్నెలకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఇంటి యజమాని వస్తె గానీ పూర్తిగా ఎంత మేరకు ఆస్తి నష్టం వాటిల్లుందో తెలుస్తుందని స్థానికులు తెలిపారు.

## వాహనదారులకు నరకయాత్ర నిద్రమత్తులో అధికారులు, కలెక్టర్ ప్రయాణించిన కనబడలేదా



నెక్కొండ, నవంబర్ 8( జనం సాక్షి ):నెక్కొండ మండల కేంద్రంలోని వర్షాలకు గుంతలు ఏర్పడ్డ ప్రధాన రహదారులను అధికారులు పట్టించుకుంటలేరని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ప్రధాన రహదారి అయిన నెక్కొండ -నర్సంపేట రోడ్డు ను కంకర రాళ్లు బయటికి ఏర్పడ్డ కనీస మరమ్మతులు ఏర్పాటు చేయడం లేదని వాహనదారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే జిల్లా అధికార యంత్రాంగా మొత్తం ప్రయాణించిన కూడా అధికారులకు రోడ్డుపై తేల్న కంకర కనబడలేదా అని చెబుతున్నారు. ఎమ్మెల్యే జిల్లా ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా నర్సంపేట రోడ్ పెట్రోల్ బంకు దగ్గర్లో వర్షాకాలం వస్తే నెక్కొండ- నర్సంపేట ప్రధాన రహదారి అయిన రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ఎత్తుకు పెంచి కల్వర్టు ఏర్పాటు చేయాలని ప్రజలు రహదారులు కోరుతున్నారు. రోడ్ కంకర బయటికి వెళ్లి మూడు సంవత్సరాల గడిచిపోతున్న పట్టించుకునే నాధుడే లేరా వాహనాధాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఈ సంవత్సర కాలంలో నైనా కల్వర్టు ఎత్తు లేపి రోడ్డు సమస్యను తీరుస్తారని కోరుతున్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియం చేసుకోవాలి: బుర్ర వెంకటేష్ గౌడ్



చిట్యాల, నవంబర్ 08(జనం సాక్షి): ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద,మధ్యతరగతి ప్రజల కోసం తీసుకు వచ్చినటువంటి ఉజ్వల యోజన పథకాన్ని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని వారు ఈ పథకానికి అర్హులని,దేశంలోని మహిళలు వంట చేసుకునే సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గమనించి నరేంద్ర మోడీ ఉచిత గ్యాస్ పథకాన్ని మాహిళ ఆధార్ కార్డు ,తెల్ల రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ,రెండు పాస్ ఫోటోలతో , దగ్గరలో ఉన్నటు వంటి గ్యాస్ ఏజెన్సీ లలో సర్టిఫికెట్లు ఇచ్చి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**నస్పూర్(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నస్పూర్ పట్టణం లో రాజీవ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఎంఎల్‌ఏ ప్రేం సాగర్ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ నూకల రమేష్,నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు,మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్,యూత్ కాంగ్రెస్ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు నరిగ నరేష్,బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇంగిడి రాజేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు ,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పెద్దవంగర నవంబర్ 08 (జనం సాక్షి )**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఆదేశాల మేరకు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, జన్మదిన సందర్భంగా. అధ్యక్షుడు సురేష్,కేకు కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తీసుకువచ్చి అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి చెందుతుంది వ్యవసాయనికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి రుణమాఫీ చేసి దేశంలోనే మార్గదర్శి గా నిలిచారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి అన్ని రంగం లో మహిళలు ఆర్థికంగా ఎదగాలని వడ్డీలేని రుణాలు , ఉచిత బస్సు సౌకర్యం, వంట గ్యాస్ , గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్లు ఉచిత విద్యుత్ ను అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన ఘనత ఆరోగ్యశ్రీ పెంపు ఉచిత వైద్యం అందించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు మన ప్రజా ప్రభుత్వం లో ఇచ్చారు.ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించి కడుపు నిండా పౌష్టికాహారం తినాలని సంకల్పంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం అందించిన ఘనత వారికే చెందుతుంది. అందుకే మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి అందించి ప్రతి హృదయాల్లో కొలువై ఉన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ రాష్ట్రానికి సుభిక్షంగా వారి సేవలు ప్రజలకు కలగాలని మనసా వాచా కోరుకుంటూ ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ డైరెక్టర్ గోపాల్ నాయక్, మండల సీనియర్ నాయకులు సంకీపెల్లి రవీందర్ రెడ్డి, తోటకూరి శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు అనపురం శ్రీను, యూత్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, చిలుక సంపత్ పోచంపల్లి మాజీ ఎంపీటీసీ సోమన్న, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, సోమనర్సయ్య, పంతులు నాయక్, రవి కందుల యాకయ్య, జాటోత్ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

## సోషల్ వెల్ఫేర్ విద్యార్థులే అన్ని రంగాల్లో రాణించాలి: ములుగు సిఐ సురేష్

### క్రీడల్లో పాల్గొన్న వారందరూ విజేతలే
### జాకారంలో గురుకులంలో క్రీడా సంబరాలు
### గెలుపొందిన వారికి మెమొంటోలు అందజేత



**ములుగు,నవంబర్08(జనం సాక్షి)**సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ములగు సీఐ సురేష్ అన్నారు.జాకారంలో జరిగిన కాలేశ్వరం జోన్ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జాకారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు వ్యవహరించగా ముఖ్య అతిథులుగా ములుగు సిఐ సురేష్ హాజరై మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న వారందరూ విజేత లేనని గెలుపు ఓటములు సహజమన్నారు. డిప్యూటీ సెక్రెటరీ స్పోర్ట్స్ ఆఫీసర్ రూత్ మణి భూపాలపల్లి డిసిఓ బిక్షపతి ఆసిఫాబాద్ జిల్లా డిసిఓ యాదగిరి ములుగు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్ శ్రీనాథ్,రజని,నర్మదా భాయి హాజరయ్యారు.దాదాపు 935 మంది క్రీడాకారులు వివిధ రకాల క్రీడలలో పాల్గొనడం జరిగింది.గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 మంథని విజేతగా నిలిచింది.అండర్ 19 ఓవరాల్ ఛాంపియన్షిప్ జాకారం విజేతగా నిలిచింది అథ్లెటిక్స్ విభాగంలో ఓరల్ ఛాంపియన్షిప్ అండర్ 14 కాసిపేట అండర్ 17 కాస్పేట్ అండర్ 19 జైపూర్ గెలుచుకున్నాయి. రూరల్ ఛాంపియన్షిప్ ఇండివిజువల్ విభాగంలో మధు కాసిపేట్ ఎం.రంజిత్ ఏటూరు నాగారం కే.సాత్విక్, జైపూర్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ పిచ్చి రెడ్డి, ప్రభాకర్,సురేష్ బాబు,శ్రీను,సుధాకర్ పిడి వెంకటరెడ్డి,పిఈటి చంద్రమౌళి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ స్టాఫ్ సెక్రెటరీ యాదగిరి, రామచంద్రం,రజిని,బ్రహ్మచారి,సంపత్,ఆనంద్,మమత,పుల్లయ్య,దయానంద్, ముఖేష్,శ్రీనివాస్,డాక్టర్ రాములు,సదయ్య, ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు డాక్టర్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపినీ చేశారు.ములుగు గర్ల్స్ హెల్త్ ఆఫీసర్, ఏటూరు నాగారం ఆధ్వర్యంలో క్రీడాకారులకు నాణ్యమైన భోజనం అందించారు.

## మాజీ ఎంపిటిసి వేముల వెంకన్న కన్నుమూత ఉప్పరగూడెంలో సోమవారం అంతిమ యాత్ర




**పెద్దవంగర నవంబర్ 08(జనం సాక్షి )**మాజీ ఎంపిటిసి వేముల వెంకన్న కన్ను మూతఉప్పరగూడెంలో సోమవారం ఉదయం 9 గంటలకు అంతిమ యాత్ర తొర్రూరు పెద్దవంగర మండలంలోని ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ ఎంపిటిసి వేముల వెంకన్న, పరమపదించిన విషయం తెలిసి స్థానికంగా విషాద ఛాయలు వ్యాపించాయి. ప్రజాసేవలో విశేషంగా కృషి చేసిన వెంకన్న మరణం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతదేహాన్ని చివరి దర్శనార్థం బంధువులు, స్నేహితుల కోసం ఇంటి వద్ద ఉంచనున్నారు. అనంతరం సోమవారం ఉదయం 9 గంటలకు ఉప్పరగూడెం గ్రామంలో దహన సంస్కారాలు జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన జడ్పిటిసి



**చిట్యాల, నవంబర్ 08( జనం సాక్షి):**మండలం కేంద్రంలోని ఒడితల వివేకానంద పాఠశాలలో ఆయాగ పనిచేస్తున్న బోనగిరి కేతక్క శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించగా శనివారం రోజు వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, తిరునహరి వెంకటేశ్వర్లు (బుజ్జన్న),మహమ్మద్ ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

